క్లుప్తంగా

భగవద్గీతపై ప్రచారం

కలువాయి: మండలంలోని వెదనపర్తి, చవటపల్లె, వెరుబొట్లపల్లె, కేశమనేనిపల్లె గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం చేశారు. త్రైత సిద్ధాంత సమితి అధ్యక్షుడు పెంచలనరసయ్య, నరసారెడ్డి, సుధాకరాచారి, కృష్ణయ్య, మధు, కిశోర్, అభినయ, మళవిక, భాగ్యమ్మ, బాషా, కిరణ్ పాల్గొన్నారు.

మెలకువలతో అధిక దిగుబడి

చిల్లకూరు: వేరుశెనగ సాగు చేసే సమయంలో రైతులు మెలకువలు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని అదానీ కృష్ణపట్నం పోర్టు ఫౌండేషన్‌కు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సెల్వరాజ్ తెలిపారు. మండలంలోని తమ్మినపట్నంలో సోమవారం వేరుశెనగ సాగు చేసే రైతులకు సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. అదానీ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ రాజేష్‌రంజన్, తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్లు ప్రారంభం

కోట: మండలంలోని చిట్టేడులో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శుభకర్‌రావు సోమవారం తెలిపారు. మూడో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు మొత్తం 401 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు నేరుగా పాఠశాలలో సంప్రదించాలన్నారు.

తపాలాశాఖలో మహిళా సమన్ సేవింగ్స్

గూడూరు: వయస్సుతో నిమిత్త లేకుండా మహిళా సమన్ సేవింగ్స్ పథకాన్ని తపాలా శాఖ తీసుకొచ్చిందని ఆ శాఖ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీఏకే కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రధాన తపాలా శాఖ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గత మార్చి 31వ తేదీన మహిళా సమన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకం మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిందన్నారు.

నేడు గడప గడపకు..

దక్కిలి: మండలంలోని శ్రీపురం సచివాలయ పరిధిలోని మాటుమడుగు, డీ ఉప్పరపల్లె(గొల్లపల్లె) గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జేసీఎస్ మండల ఇన్‌చార్జీ చింతల శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

చెంబేడులో రేపు

పెళ్లకూరు: మండలంలోని చెంబేడు సచివాలయంలో బుధవారం ఎమ్మెల్యే కిలివేటి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీపీ శేఖర్‌రెడ్డి తెలిపారు.

బాలాయపల్లి మండలంలో రేపు

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలంలోని కడగుంట, వాక్యాం, నిండలి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19వ తేదీన కడగంట, 20వ తేదీన నిండలి, వాక్యాం గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులు నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

వ్యాపారిపై దాడి

కోట: రంగన్నగుంట వద్ద రోడ్డుపై టెంకాయిల వ్యాపారం చేస్తున్న సాయితేజ అనే వ్యక్తిపై సోమవారం రాత్రి కొందరు దాడికి పాల్పడ్డారు. మోటారుసైకిల్‌పై వచ్చిన ముగ్గురు యువకులు బాకీ విషయమై గొడవ పడి కత్తితో దాడి చేయడంతో గాయమైంది. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ పుల్లారావు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. దాడికి పాల్పడిన వారు తోటపల్లి గూడూరు కు చెందిన వారుగా తెలపడంతో వారి కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సైదాపురం: స్థానిక షామైన్ కాలనీకి చెందిన మొలకల సుబ్రమణ్యం (30) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఎస్ఐ నాగబాబు కథనం మేరకు.. మొలకల సుబ్రమణ్యం ఈ నెల ఒకటో తేదీన మోటారు సైకిల్‌పై సైదాపురం గ్రామానికి వచ్చి మద్యం సేవించి, తిరిగి ఇంటికి వెళుతుండగా అదుపు తప్పి పడ్డాడు. ఈ ఘటనలో గాయపడిన అతడు తిరుపతిలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

వెంకటగిరి: పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బీవీ రామయ్య తెలిపారు. పట్టణంలోని సోమవారం ఆయన పలుప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యదర్శికి నోటీసులు

కోట: మండలంలోని తిన్నెలపూడి పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీఓ భవానీ సోమవారం తెలిపారు. విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం, సచివాలయం సిబ్బంది, వలంటీర్లకు జీతాలు చెల్లింపులో ఆలస్యంపై ఫిర్యాదులు అందడంతో తిరుపతి జిల్లా డీపీఓ రాజశేఖర్ రెడ్డి విచారణ జరిపారన్నారు. ఈ క్రమంలోనే నోటీసులు జారీ చేశారని చెప్పారు.

నేడు, రేపు ఆధార్ క్యాంపు

దొరవారిసత్రం: ఏకొల్లు పంచాయతీలోని పాళెంపాడులో మంగళ, బుధవారాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సింగయ్య తెలిపారు. పంచాయతీ పరిధిలోని ప్రజలు ఆధార్ సేవలు వినియోగించుకునేలా వలంటీర్లు చర్యలు తీసుకోవాలన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

నాయుడుపేటటౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ప్రజలంతా మరోసారి ఆయన్ని ఆశీర్వదించాలని నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని దర్గావీధి, ఆంధ్రా బ్యాంక్ వీధి, ముకాంబికదేవినగర్ తదితర ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇళ్ల యజమానుల అనుమతితో ఇళ్లు, దుకాణాల వద్ద స్టిక్కర్లు అంటించారు. కౌన్సిలర్లు పాపాడి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున పాల్గొన్నారు.



నాయుడుపేటలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న వెంకటకృష్ణారెడ్డి

వద్దిగుంటకండ్రిగలో..

నాయుడుపేట మండలంలోని వద్దిగుంట కండ్రిగలో వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, విజయ డెయిరీ డైరెక్టర్ కట్టా భవానీరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ఓజిలి: రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్ గజ్జల సుబ్బరాయులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత యల్లంరాజు రాంప్రసాద్ రాజు అన్నారు. చిలమానుచేనులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కొండూరు రామూర్తిరాజు, రాంప్రసాద్, రాధాకృష్ణంరాజు, భువనశేఖర్‌రాజు, సుబ్బరాయులురాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ ఆశీర్వదించండి

గూడూరు: పార్టీలకతీతంగా అర్హతే కొలమానంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని సచివాలయ కన్వీనర్ దాసరి వెంకటేశ్వర్లు కోరారు. పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లోని ఒకటో సచివాలయం పరిధిలో అయన సోమవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యాక్రమం నిర్వహించారు. షేక్ బాబు, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ సీఎం చేసుకుందాం

కోట: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, మళ్లీ జగనన్ననే సీఎం చేసుకుందామని చెబుతున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి అన్నారు. కొక్కుపాడు సచివాలయం పరిధిలోని సూరిశెట్టిపాళెంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. సంపత్‌కుమార్‌రెడ్డి, నాయకులు యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, సుకుమార్ పాల్గొన్నారు.





నాయుడుపేటటౌన్: వద్దిగుంటకండ్రిగలో.. పాల్గొన్న కట్టా వెంకటరమణారెడ్డి, చిలమానుచేనులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న యల్లంరాజు రాంప్రసాద్‌రాజు

'జగనన్నే మాభవిష్యత్తు'కు విశేష స్పందన

చిట్టమూరు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి పల్లెల్లో విశేష స్పందన లభిస్తుందని వైఎస్సార్ సీపీ నేత, తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడు షేక్ రెహ్మాన్ అన్నారు. కోగిలి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి, స్టిక్కర్లను అంటించారు.

నిరుపేదల చిరునవ్వే జగనన్న లక్ష్యం

సైదాపురం: నిరుపేదల చిరునవ్వే జగనన్న లక్ష్యమని ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, కలిచేడు సర్పంచ్ సురేష్ పేర్కొన్నారు. మండలంలోని కలిచేడు సచివాలయం పరిధిలో జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

రాపూరు: వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని మైనార్టీసెల్ మండల అధ్యక్షుడు డాక్టర్ ఖాదర్‌బాషా, కోఆప్షన్ సభ్యుడు సయిాద్ సయ్యద్ పేర్కొన్నారు. రాపూరులో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. సాదత్, ఆసిఫ్, మహ్మదీ, జాకీర్, అలీమ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు

విస్తృతంగా జగనన్నే మా భవిష్యత్

వెంకటగిరి: వెంకటగిరిలోని 25 వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం సోమవారం విస్తృతంగా నిర్వహించారు. సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు స్థానికుల ఇళ్లకు వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. వారి అనుమతితో ఇళ్లకు, ఫోన్‌లకు స్టిక్కర్లు అంటించారు.







గూడూరు: అంబేడ్కర్‌నగర్‌లో..పాల్గొన్న దాసరి వెంకటేశ్వర్లు, కోట: సూరిశెట్టిపాళెంలో.., చిట్టమూరు: కరపత్రాలు పంచుతున్న షేక్ రెహ్మాన్







సైదాపురం: కలిచేడులో..పాల్గొన్న ఎంపీపీ, సర్పంచ్, రాపూరులో.. పాల్గొన్న మైనార్టీనాయకులు, వెంకటగిరి: ఒకటో వార్డులో..

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

గూడూరు: పట్టణంలోని పెద్ద మసీదులో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పాల్గొన్నారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ బీ శ్రీనివాసులు ఉన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎల్లసిరి

తహసీల్దార్‌ను బదిలీ చేయాలని వినతి

వెంకటగిరిరూరల్: స్థానిక తహసీల్దార్‌ను బదిలీ చేయాలని వెంకటగిరి ఎంపీపీ తంబిరెడ్డి తనుజా రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు సోమవారం తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం గురుమూర్తి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ మండల అభివృద్ధికి సహకరించడం లేదని, అలాగే స్థానిక ప్రజా ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం లేకుండా పనులు నిర్వహిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న భూ సర్వేలో అసైన్‌మెంట్ కమిటీ సభ్యులకు భూ రీసర్వే, గ్రామ సభలపై ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆరోపించారు. అంతేగాకుండా కుల ధ్రువీకరణపత్రం మంజూరు, రెవెన్యూ సేవలు అందక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నట్లు ఆరోపించారు.



తిరుపతి ఎంపీ గురుమూర్తికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ తనుజారెడ్డి తదితరులు

స్పందనను సద్వినియోగం చేసుకోవాలి

వెంకటగిరి: సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం వార్డు సచివాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య పేర్కొన్నారు. ఆ వార్డు సచివాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించి సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ వార్డులో తలెత్తిన సమస్యలను నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన

కలువాయి: మట్టి నమూనాల సేకరణ, దాని ప్రాధాన్యత గురించి వ్యవసాయ సిబ్బందికి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఏఓ వి.ప్రతాప్ తెలిపారు. ప్రస్తుతం రైతులు యథేచ్ఛగా రసాయన ఎరువులు వాడుతున్నారని, అది సరైన విధానం కాదని, మట్టి పరీక్షల ఆధారంగా రైతులు ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు. వ్యవసాయ సిబ్బంది రైతులకు ఈ విషయమై అవగాహన కల్పించాలన్నారు. మట్టి నమూనాల సేకరణకు రైతుల వివరాల నమోదుకు మీ సమీప రైతు భరోసాకేంద్రంలో వీఏఏను సంప్రదించి, నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం పొలంలో మట్టి నమూనాలను ఎలా సేకరించాలో డెమో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏఈఓ టి.అనిత పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

పేదలను ఆదుకోవడమే రంజాన్ పరమార్థం

నాయుడుపేటటౌన్: పేదల ఆకలి బాధలను తెలుసుకుని, వారిని ఆదుకోవాలన్నదే రంజాన్ పండుగ పరమార్థమని, అందుకే ముస్లింలు ఈ మాసంలో ధానధర్మాలు చేస్తుంటారని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక అన్నారు. పట్టణంలోని ముస్లిం మైనారిటీ నాయకులు, 14 వార్డు కౌన్సిలర్ షేక్ షబ్బీర్ దాతృత్వంతో రంజాన్ పండుగను పురస్కరించుకుని అగ్రహారపేటలోని వారి నివాసం వద్ద సోమవారం అతని వార్డు పరిధిలోని పేద ముస్లింలతో పాటు ఎస్సీ, ఎస్టీ ఇతరులు సుమారు 500 మందికి చీరలు, లుంగీలు, షర్టులను చైర్ పర్సన్‌తో పాటు వైఎస్సార్ సీపీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి, కరింబాయి చెంచయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న చైర్ పర్సన్, నేతలు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాయుడుపేటటౌన్: పట్టణంలో విద్యుత్ స్తంభాల మార్పు కారణంగా మంగళవారం పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో డీఈఈ ఆర్ శేఖర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గోమతి సర్కిల్ నుంచి పిచ్చిరెడ్డితోపు వరకు రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలను మార్చుతున్నామని చెప్పారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు బాలాజీ గ్రీన్ సిటీ, బీఎంఆర్ నగర్, ఎల్‌ఏ సాగరం పాత, కొత్త డీడీ కాలనీలు, భూపయ్య గిరిజన కాలనీ, అగ్నిమాపక శాఖ కార్యాలయం వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అక్రమ లేఅవుట్‌లు వేస్తే చర్యలు



లేఅవుట్‌ను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ

చిట్టమూరు: మండలంలోని కొత్తగుంట గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్‌లు వేస్తే తగు చర్యలు తీసుకుంటామని డీఎల్‌పీఓ వెంకటరమణ హెచ్చరించారు. సోమవారం కొత్తగుంట గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా వేస్తున్న లే అవుట్‌లను పరిశీలించారు. వెంటనే మట్టి తరలింపు పనులు నిలిపి వేయాలని ఆదేశించారు. అనంతరం యజమానులకు నోటీసులు అందజేశారు. నోటీసులు తీసుకున్న మూడు రోజుల్లోపు తాము నోటీసులో సూచించిన డాక్యుమెంట్లను అందజేయాలని కోరారు. వ్యవసాయ భూమిని కమర్షియల్ భూమిగా మార్చిడి అయినట్లు అనుమతులు వచ్చిన తర్వాతే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈఓపీఆర్డీ మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి



దక్కిలి: మాట్లాడుతున్న ఈఈ మోహన్‌రావు

దక్కిలి: జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని గూడూరు హౌసింగ్ ఈఈ మోహన్‌రావు తెలిపారు. దక్కిలిలో సోమవారం ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పక్కా గృహాల లబ్ధిదారులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈఈ మోహన్‌రావు మాట్లాడుతూ మండలంలో 426 పక్కా గృహాలకు గాను మొదటి విడతలో 184 పక్కా గృహాలు మంజూరు అయ్యాయని చెపారు. హౌసింగ్ డీఈఈ జహీర్ ఉద్దీన్, ఎంపీడీఓ కోటేశ్వరరావు, ఏఈఈ రాజా, వర్క్ ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

జగన్ సుపరిపాలనకు బ్రహ్మరథం



కొండూరులో లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ: రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన సోమవారం కూడా కొండూరు పంచాయతీలో ఎ మ్మెల్యే కిలివేటి పర్యటించారు. ప్రతి ఇంట ఎమ్మె ల్యేకి స్థానికులు సాదర స్వాగతం పలికి హారతులు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా లబ్ధి దారులకు సంక్షేమ పథకాల గురించి వివరించి బుక్‌లెట్లు అందజేశారు. కిలివేటి మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధికే సంక్షేమ పథకాల అమలు చేస్తూ ముందుకు వెళుతున్నారన్నారు. దోచుకోవడం తప్ప ఇతరులకు పెట్టడం తెలియని కొందరు స్వార్థ రాజకీయ నాయకులు సంక్షేమ పథకాలను తప్పుపడుతూ పేదలకు సాయం అందకుండా చేయాలనే కుట్రలకు తెరలేపారని విమర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో తిరుగుతున్న తమకు పేదల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాల విలువ ఎంతన్న విష యం తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమూరు రవిరెడ్డి, ఎంపీపీ రఘురెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుదర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు జయంతి, వైస్ ఎంపీపీ వెంకటేష్, నాయకులు మునిరత్నంరెడ్డి, మునీష్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ముగం, కోదండం, మునుస్వామిరెడ్డి, చంద్రయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

వళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు

సూళ్లూరుపేట రూరల్: తనకు సంస్కారం లేదని విమర్శిస్తున్న టీడీపీ నాయకులకు సంస్కారం లేదని, వారే వళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సూళ్లూరుపేటలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసలు సంస్కారం లేని వ్యక్తులు వారేనని, టీడీపీ జిల్లా కార్య దర్శి వేనాటి సతీష్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోలూరు పద్మ, కౌన్సిలర్లు సాజన్య, రమ్య, ఎంపీపీ కొలిమి రఘు పాల్గొన్నారు.

సంక్షేమం అమలులో సరికొత్త చరిత్ర



దక్కిలి: లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



నేదురుమల్లికి అభినందనలు తెలుపుతున్న శివకుమార్

దక్కిలి: సంక్షేమ పథకాల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని శ్రీపురం సచివాలయం పరిధిలో వెంగమనాయుడుపల్లె, శ్రీపురం గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి చింతల శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్, వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, పాదిలేటి దశరథరామిరెడ్డి, సర్పంచ్ పెంచలరత్నమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కంభంపాటి రాధారాణి, బుట్టి చంద్రారెడ్డి, సన్నిబోయిన ఈశ్వరయ్య, గోపాల్‌రెడ్డి, వీరయ్య, జడపల్లి చలపతి, ఆదిరెడ్డి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే లక్ష్యం సాధ్యం

వాకాడు: రానున్న ఎన్నికల్లో అందరి సమష్టి కృషితోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనుకున్న గెలుపు స్థానాల లక్ష్యం సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన వాకాడులోని తన పెద్దనాన్న, సీజీసీ సభ్యుడు డాక్టర్ నేదురుమల్లి పద్మనాభరెడ్డి 92వ జన్మదినం వేడుకల్లో పాల్గొన్నారు. పెద్దనాన్న పద్మనాభరెడ్డిని శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, నేతలు దామోదర్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, అజిత్‌కుమార్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, కోటిరెడ్డి, కృష్ణారెడ్డి, నాగూర్‌రెడ్డి, శేషురెడ్డి, పాల్గొన్నారు.

నేదురుమల్లితో శివకుమార్ భేటీ

సైదాపురం: వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని సోమవారం వాకాడులోని ఆయన నివాసంలో సైదాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు గోగినేని శివకుమార్ కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట జేఎస్‌సీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, ఎంపీటీసీ వెంకటరమణయ్య, నేతలు నలమారు రాంగోపాల్‌రెడ్డి, మాలకొండారెడ్డి, వెంకట్రాజు, శ్రీనివాసులురాజు ఉన్నారు.

వైభవంగా రథోత్సవం

సైదాపురం: మండలంలోని వైకుంఠపురంలో ఉన్న శ్రీమహావిష్ణువు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి విశేషాలంకరణ చేసి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని రథంలో కొలువుదీర్చి, మాడవీధుల్లో ఊరేగించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు.



సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

చిల్లకూరు: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు ఏడాదిలో నాలుగుసార్లు గ్రామసభలు ఏర్పాటు చేసి, అక్కడికక్కడే పరిష్కారం చేస్తామని ఈఓపీఆర్‌డీ మాణిక్యం అన్నారు. మండలంలోని వరగలి సచివాలయంలో సోమవారం సర్పంచ్ బండి మాధవి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలతో పాటుగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన కాలనీల్లో వారికి చట్టాలపై అవగాహన కార్యక్రమాలను ఎప్పుడు చేపట్టాలనే విషయాలపై చర్చించారు. ఎంపీటీసీ సభ్యుడు దారా కోటేశ్వరరావు పాల్గొన్నారు.



గ్రామసభలో పాల్గొన్న అధికారులు, నేతలు

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పెళ్లకూరు: మండలంలోని వివిధ గ్రామ సచివాలయాలల్లో అందిస్తున్న ఆధార్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సోమవారం ఎంపీడీఓ సురేష్‌బాబు సూచించారు. ఈనెల 15న శిరసనంబేడు సచివాలయం, 19న కానూరు, 20న తాళ్వాయిపాడు, 26న చావలి, 27న బంగారంపేట సచివాలయాల్లో ఏర్పాటు చేస్తున్న ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని 13 సచివాలయాల్లో ఆధార్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 0–5 ఏళ్ల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఆధార్‌కు మొబైల్, మెయిల్ ఐడీ లింక్ చేయడం, బయోమెట్రిక్, పేరు, చిరునామా, పుట్టిన తేదీ తదితర సవరణలు చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. అలాగే కొత్తగా ఆధార్ నమోదుతో పాటు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

జాగ్రత్తలతో ప్రాణ,ఆస్తి నష్టం నివారణ

గూడూరు: అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో చిన్నచిన్న జాగ్రత్తలు పాటించడంతో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా నివారించవచ్చని అగ్నిమాపక శాఖాధికారి చలమయ్య పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు, వాటిని ఎలా నివారించాలనే విషయాలపై ఆ శాఖాధికారులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖాధికారి చలమయ్య మాట్లాడుతూ ఎక్కువగా షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీల ద్వారానే అగ్నిప్రమాదాలు జరుగుతాయన్నారు. ఈ క్రమంలో షార్ట్ సర్క్యూట్‌లు జరుగకుండా, నాణ్యతతో కూడిన కేబుల్స్‌ను ఏర్పాటు చేసుకోవడంతోపాటు, అలాగే ఫైర్ సేఫ్టీ పరికరాలను కూడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ విజయ్‌కుమార్, సీహెచ్ డేవిడ్ సన్, శ్రీహరి, చంద్రశేఖరం, ప్రదీప్, తాజ్‌మాల్ హుస్సేన్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల నివారణ

రాపూరు: అప్రమత్తతతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని రాపూరు అగ్నిమాపక శాఖ అధికారి కుప్పయ్య పేర్కొన్నారు. అగ్నిప్రమాదల వారోత్సవాల సందర్భంగా సోమవారం పెట్రోల్ బంకు, గ్యాస్ గోడౌన్లల్లో సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.



నాయుడుపేటటౌన్: అగ్నిప్రమాదాల నివారణపై డెమో ఇస్తున్న అధికారులు

అగ్నిప్రమాదాలపై నివారణపై అవగాహన

నాయుడుపేటటౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల వద్ద అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిమాపక శాఖ అధికారి కే శ్యామ్‌బాబు, సిబ్బంది, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.